# పిసినిగొట్టు

వే. దమయంతి

పగలంతా వాగిననోరు సంధ్యచీకట్లలో సన్నగిల్లింది. ముగ్గురు పెద్దడాక్టర్లు ఒకళ్లకు తెలియకుండా ఒకరు వచ్చి చూశారు. మూర్తిగారిని పరీక్ష చేశారు. ఉలకడు పలకడు. కొద్దిగంటల క్రితం యిల్లు దద్దరిల్లేటట్టు అరిచిన మూర్తిలో యింత ఊహింపలేనిమార్పు తక్కువటైంలో ఎలావచ్చిందా అని అందరికీ సందేహమే గల్గింది. అంతేకాదు ఆయన 43 సంవత్సరముల జీవితంలో కూడా ఎప్పుడూ ఒకర్ని తన శరీరము యొక్క ఆరోగ్యం నిమిత్తం పీసమెత్తు పని ఎవరిచేత చేయించుకోలేదు. ఆ అవసరం కూడా ఎప్పుడూ కలగలేదు. ఒకసారి మాత్రం వానలో తడిసినప్పుడు కొద్దిగా ఒళ్లు భారకించింది.యింట్లో తన దగ్గరవున్న మందులతోటే పెళ్లానిక్కూడా తెలియకుండా సరిచేసుకున్నాడు. అందువల్లే ఆయనకు ఏడాక్టరుతోటి ఎక్కువ పరిచయం కలగలేదు.

ఊళ్లో మూర్తిగారంత పెద్ద మోతుపరుకి ఏడాక్టరుతోటీ స్నేహం లేకపోవడం, ఏ ఆఫీసరుతోటి పరిచయుం లేకపోవడం వూళ్లో వాళ్లందరికీ ఒక విధమైన ఈర్ష్యగా వుంటూ వుండేది. ఊళ్లో పెద్ద ఆఫీసర్లకి మూర్తిగారి తత్వం అర్థం కాక వింతగా చూస్తూండే వారు. అంతేకాదు. కొంత మందిమూర్తిగారికి చాలా పొగరని ఎప్పుడో తగినశాస్తి చెయ్యాలని అనుకుంటూ వుండేవారు. కాని అందరు ఆయన వెనక నిలబడి ప్రగల్భాలు చెప్పేవారేగాని ఆయన ఎదుటకువచ్చి ఒక్కసారన్నా నోరు మెదపలేక పోయేవారు.

ఎమిటో మూర్తిగారంటే అందరికీ భయంగానే వుండేది. ఆయన కోరమీసాలు చూసేటప్పటికి కొత్తగా యింటికి వచ్చిన చంటిపిల్లలు సయితం గుక్కపట్టి ఏడ్చేవారు. మూర్తిగారికి ఊళ్లోవాళ్లతో అంతపరిచయం కాకపోయినా ఊళ్లోవాళ్లందరికీ కూడా మూర్తిగారు తెలుసు. అదే ఆయనలోని విశిష్టత.

ముగ్గురు డాక్టర్లు నిదానంగా పరీక్షించారు గాని అసలు జబ్బు ఏమిటో మాత్రం కనిపెట్టలేక పోయారు. నాడి బాగానే వుందన్నారు అందరు కూడా. జబ్బుమాత్రం ఫలానా అని నిర్ధారణ చెయ్యలేక పోయారు. ముగ్గురు డాక్టర్లు మూడు రంగుల మందులు యిచ్చారు.

రాత్రి 10 గంటలు కూడా అయిపోయింది. అప్పుడే స్పృహతప్పి 4 గంటలు దాటింది. బామ్మగారు (మూర్తిగారి తల్లి) వంటయింట్లో కూర్చుని ఎవరూ చూడకుండా ఏడుస్తున్నారు తనకి కొడుక్కు సంబంధం వదిలిపోతుందని యింక మూర్తి బ్రతకడని

పార్వతివద్ద పరువు పోవడంవల్ల తెల్లబోయిన ముఖంతో శివుడు "నీవు నాప్రతిబింబం అగు ఆంజనేయుణ్ణి కూడా నీవు గెల్చిరాగానే రాసిస్తా" నన్నాడు.

శని హిమవత్పర్వతంలో తపస్సు చేసుకుంటూవున్న హనుమంతుని వద్దకు వెళ్తుతాడు. మరల కైలాసంలో కార్యక్రమం ఆరంభింప బడుతుంది.

♦ ♦ ♦

అంజనేయుని వద్దకు శనిగాడు చేరాడు. "నీవద్దకు వచ్చాను. కాచుకో నాప్రతాపం" అన్నాడు శని.

"నేను బ్రహ్మచారిని, శనిగా - నీకు యిక్కడ కూర్చోడానికి కుర్చీ, తినడానికి అన్నం ఎలాదొరుకుతుంది? సంసారులిండ్లకు పో" అన్నాడు అతను;

"నిన్ను గెలిస్తేనేగాని మహాత్మ శని అనే బిరుదు రాదు నాకు - నీవు ఓడినట్లు ఒప్పుకో" అన్నాడు శని.

వీడిమాటలకు మండిపొయ్యాడు ఆకోతి "ఎక్కడ కూర్చొంటావూ?" అన్నాడు.

"నీభుజం మీద" అన్నాడు. వేళాకోళంగా శని.

"రా! కూచో" అన్నాడు - అతను.

శనిభుజం ఎక్కాడు. ఆంజనేయుడు పెద్దపర్వతాన్ని ఎత్తి శనిమీద వుంచాడు. క్రిందభుజం పైన పర్వతం ఈరెంటి మధ్య శని నల్గిపోసాగాడు. గర్వంపోయింది శనికి. ప్రాణమోపంలో పడ్డాడు. వదలిపెట్టమని ప్రాధేయ పడ్డాడు. కోతులరాయుడు, నారదుడు, "శనీ! నీవుచస్తే లోకానికి ఎంతో మేలు చేసిన వాణ్ణి అవుతా నల్గిపోయి శనిగా చావరా?" అంటాడు.

శనికో వుపాయం తోచింది. చాలాసేపు బాధపడినాడు అది - ఇది - "నేను చస్తే నరులు రాముణ్ణి తలంచరు, నేను పీడిస్తేనే నీరాముణ్ణి నిన్ను తల్చడం, నేను చచ్చాక నీపేరుండదు. అది ఆలోచించుకో!" అంటూ మేకపోతు గాంభీర్యం చూపాడు శని. మందుపారింది. నిజం అనుకొని రాముడికోసం శనిగాణ్ణి వదిలేస్తాడు - ఆంజనేయుడు. పర్వతం తియ్యగానే శనిగాడు పరిగెత్తిపారిపో సాగాడు. థాన్సు అని చెప్పకుండా పోతున్నందుకు కోపం వచ్చి అతను వాలాన్ని పంపినాడు. వాలం శరవేగంతోపోయి శనిగాణ్ణి పట్టితీసుకొచ్చింది బంధించి - శని గజగజ లాడిపోతున్నాడు. ఈసంకటం తప్పించుకోవడం ఎలాగా అనేది తోచక.

"ఒరేశనీ! నాపేరు స్మరించగానే నీవువారిని వదలి పెట్తానను! వదుల్తా?" అన్నాడు అంజనేయుడు.

శని తలవూపినాడు. వాలం సల్లింది. విముక్తి కలుగంగానే "అయితే నావరమగు శనివారం నాడే పూజలు చేయించుకోవలెను." అన్న షరతులు పెట్టినాడు. అంజనేయుడు సరేనన్నాడట. ఆనాటినుంచి ఆంజనేయ పూజకు అన్నివారాలకంటే శనివారం ముఖ్యంగా ఎంచబడింది. ఎలాంటి శనిపీడ అయినా ఆంజనేయుని స్తోత్ర, పూజా, సేవ, జప, అర్చన, అష్టోత్తర, సహస్రనామ స్తవ, మంత్ర తావేజులవల్ల పోవడం వాడుక అయింది లోకంలో.

మిసెస్. ఆంజి